విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
బుధవారం 10 సెప్టెంబరు 2025 8 పేజీలు

టీటీడీ అన్నప్రసాద వితరణకు

కూరగాయల దాతల సేవలు అపురూపమైనవి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు ఏనాడు ఏ కొరతా రాకుండా టీటీడీ నిరంతరాయంగా అన్నప్రసాద సేవలు అందించి వారి మన్ననలు సాధించడానికి తోడ్పడుతున్న కూరగాయల దాతల సేవలు అమూల్యమైనవి, అపురూపమైనవని టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి కొనియాడారు.

2 లో

లింగ నిర్ధారణ చేస్తే..

కఠిన చర్యలు

- ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్ హెూమ్స్, వైద్యులు చట్టాన్ని పాటించాలి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: జిల్లాలో లింగ నిర్ధారణ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం తిరుపతి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లను, నర్సింగ్ హెూమ్స్, వైద్యులు, అనుమతి లేకుండా నడుపుతుంటే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఎట్టి పరిస్థితిలోను లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడరాదని చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన శిక్షలుంటాయని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఉన్న ఎఎన్ఎమ్ లు, ఆశ వర్కర్లు, గర్భిణిలకు

2లో

మామిడి రైతులకు కిలోకు రూ.12..

సత్వరం చెల్లించాలి

> రైతుల ఓపిక ను పరీక్షించడం తగదు..
>
> అలసత్వానికి నిరసనగా అక్టోబర్ నుండి ప్రత్యక్ష కార్యాచరణ..

విశాలాంధ్ర - చిత్తూరు : ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులకు బిల్లులను సత్వరం చెల్లించాలని లేనిచో అక్టోబర్ నెలలో మహెూద్యమం నిర్వహించనున్నట్లు ఏపీ రైతు సంఘం,, మామిడి రైతుల సంక్షేమ కమిటీ తీర్మానించింది. మంగళవారం తిరుపతిలో గంధమనేని శివయ్య భవన్లో డా.టీ. జనార్ధన్ అధ్యక్షతన మామిడి రైతుల సంక్షేమ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య వక్తలుగా పాల్గొన్న ఎపి.రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏ.రామానాయుడు, హేమలత లు మాట్లాడుతూ గత రెండు నెలలుగా మామిడి రైతుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, జిల్లా అధికారుల ధోరణి కేవలం మభ్య పెట్టేందుకే దోహదపడుతోందని ,సమస్య పరిష్కారం చూపడంలో దోబూచులాడు కుంటున్నారని విమర్శించారు. సీజన్ ప్రారంభించినప్పటి నుండి

2 లో

క్వారీల కుంభకోణంపై..

చంద్రబాబు వైఖరేంటి...?

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లా లో క్వారీల కుంభకోణం పై తన వైఖరి ఏంటో చెప్పాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాదికాకముందే ప్రకృతి సంపద మట్టి దోపిడీ చేస్తూ కొండల్ని తవ్వి తమిళనాడు కు తరలించేస్తున్నారన్నారు.జీడి నెల్లూరు నియోజకవర్గం లో శ్రీరంగరాజపురం,తమిళనాడు సరిహద్దులో ఉన్న పాలసముద్రం నుంచి మట్టి తరలించి కోట్లు సంపాదిస్తున్నారన్నారు.జీడి నెల్లూరు ఎమ్మెల్యే థామస్ స్థానిక సమస్యలపై దృష్టి పెట్టడం కంటే మట్టి వ్యాపారం పైనే దృష్టి సారించారని అన్నారు.వారానికో నెలకోసారి నియోజకవర్గంలో తళుక్కుమని మెరసి

2 లో

రైతులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం

- మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి
- చిత్తూరులో వైసీపీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు

విశాలాంధ్ర - చిత్తూరు : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతులను దగా చేస్తుందని వైసీపీ నేత మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఆరోపించారు. మంగళవారం చిత్తూరులో వైసీపీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా నగరంలోని గంగినేని చెరువు నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు రైతులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ రైతులకు అనేక హామీలు ఇచ్చి రాజకీయ లబ్ధి పొంది ప్రస్తుతం రైతులను విస్మరించిందన్నారు. కనీసం యూరియాను

2 లో

దాతల సేవలు అపురూపమైనవి

(మొదటి పేజీ తరువాయి) తిరుమలలోని అన్నమయ్య భవనంలో త్వరలో రానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా కూరగాయల దాతలతో మర్యాదపూర్వకంగా మంగళవారం సమావేశమ య్యారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, గత 18 నెలలుగా టీటీడీ మరింత నాణ్యమైన, రుచి కరమైన అన్నప్రసాదాలు అం దిస్తూ, 96% మంది భక్తుల సంతృప్తిని టీటీడీ పొందగలిగిందని చెప్పారు. ఇటీవల అన్నప్రసాద వితరణ విస్తరణ చేసిన నేపథ్యంలో దాతలు మరింతగా ముందుకు వచ్చి సహకరించాలని ఆయన కోరారు. అన్నప్రసాదం విభాగం అధికారులు డైనమిక్ మ్యాపింగ్ ద్వారా వివిధ రకాల కూరగాయలను దాతల నుండి సేకరించాలని ఆయన ఆదేశించారు. "మైక్రో లెవెల్ ప్లానింగ్ అవసరమని, ప్రాంతాల భౌగోళిక పరిస్థితు లకు అనుకూలంగా దాతలు కూరగాయలు అందించేందుకు ప్రోత్సహించాల న్నారు. అలాగే దాతలతో వాట్సాప్ గ్రూప్ ప్రారంభిస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అంతకు మునుపు అన్నప్రసాదం డిప్యూటీ ఈవో శ్రీ రాజేంద్ర కుమార్, క్యాటరింగ్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ జి ఎల్ ఎన్ శాస్త్రిలు మాట్లాడుతూ, గత నాలుగేళ్లలో కూరగాయల విరాళాలు 2022లో 5.79% నుండి 2025లో దాదాపు 7% వరకు పెరిగాయని వివరించారు. ప్రస్తుతం దాతలు రోజుకు 25 రకాల కూరగాయలు, 6-7 టన్నులు విరాళంగా ఇస్తున్నారని, రాబోయే బ్రహ్మోత్సవాల సమయంలో రోజుకు 10 టన్నులు అవసరం ఉంటుందని తెలిపారు. అందుకు దాతలు సహకరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. తరువాత అదనపు ఈవో తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కూరగాయల దాతలను శ్రీవారి ప్రసాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా అన్నప్రసాదం ఏఈఓ శ్రీ శివశంకర్, సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాస్, సిబ్బంది, దాతలు పాల్గొన్నారు.

సత్వరం చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి) రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ గుజ్జు యజమానుల సిండికేట్ పై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం శోచనీయమ న్నారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకో వడంలో మెతక వైఖరెందుకు వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులు రూ. 260 కోట్లు విడుదల చేసి రెండు నెలలు కావస్తున్నా, గుజ్జు యజమానులతో లాలూచి వల్లే నేటికీ నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సత్వరం తొలుత ప్రకటించిన మేరకు రూ. 12 చొప్పున వెంటనే రైతుల అకౌంట్లో జమ చేయాలని, లేనిచో అక్టోబర్ ఒకటో తేదీ నుండి రైతాంగం ఉద్యమాలను చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మామిడి రైతు నాయకులు సి.మునీశ్వర్ రెడ్డి, బెల్లంకొండ శ్రీనివాసులు, మణిరత్నం నాయుడు, గోవిందు స్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వైఖరేంటి...?

(మొదటి పేజీ తరువాయి) నేనూ వున్నాను అని వెళ్తున్నారని అన్నారు. అతని చుట్టూ ఒక కోటరీని ఏర్పాటు చేసుకుని అక్రమ దందాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇదే విషయమై అధికారపార్టీ కి చెందిన ప్రధాన పత్రికలు ఛానళ్లు కూడా అతని అక్రమాలు ఎత్తిచూపాయన్నారు. స్థానిక పోలీసులు, తహశీల్దార్లు అక్రమ రవాణా ను అడ్డుకుని వాహనాలను వారి అదుపులోకి తీసుకుంటే అధికార దర్పం ప్రదర్శించి తీసుకెళ్తున్నారని తెలిపారు. క్వారీల కు అనుమతులు లేకున్నా మట్టి పక్కరాష్ట్రాల కు తరలించి సొమ్ము చేసుకుంటున్న దారుణాలపై జిల్లా కలెక్టర్, మైన్స్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. మండల స్థాయి అధికారులపై ఎమ్మెల్యే పీఏ చంద్రశేఖర్ బెదిరింపులకు పాల్పడుతున్నారని చెబుతున్నారని అన్నారు. ఇటీవల పీఏ ఆగడాలపైఆ పార్టీ నేతలే జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసారని గుర్తు చేసారు. శ్రీరంగరాజపురం లో ఓ క్వారీ కి అనుమతులు లేకుండా నిర్వహణ జరుగుతున్న నేపథ్యంలో అక్కడి తహసీల్దార్ 20 వాహనాలు అదుపులోకి తీసుకుంటే ఆ కేసు ఏమైందో బయటికి రాలేదన్నారు. అదేరోజు ఎమ్మెల్యే పీఏ చంద్ర శేఖర్ ఈ క్వారీ విషయమై సోషల్ మీడియాలో పోస్ట్ చేసినా పత్రికలలో రాసినా కఠినచర్యలు తీసుకోబడునని ప్రకటన విడుదల చేసారని దీన్ని బట్టి ఎలాంటి దందా కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు. కోట్ల రూపాయల సంపద తమిళనాడు కు తరలిపోతుంటే, ప్రభుత్వ సంపద కొల్లగొడుతుంటే ఈ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మౌనం వెనక అంతర్యం ఏంటో ప్రజానీకానికి తెలియజేయాలని అన్నారు. ఈ అక్రమాలు ప్రజలు గమనిస్తున్నారని రాబోవు స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెబుతారన్నారు. జీడి నెల్లూరు నియోజకవర్గంలో అక్రమ మట్టి రవాణా ఇలానే కొనసాగితే రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లో రైతులను తరలించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి) వైద్య సేవలు అందించే సమయములో వారికి లింగ వివక్షత పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ సృష్టికి స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమని లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని, అటువంటి చర్యలకు పాల్పడకూడదని అవగాహన కల్పించాల న్నారు. జిల్లాలో జన్మిస్తున్న మగ ఆడ శిశువుల నిష్పత్తి ప్రస్తుతం 1000-901 ఉన్నదని ఈ సంఖ్య క్రమేపి తగ్గిపోతే భవిష్యత్తులో ప్రమాదకరమని కావున ప్రజలు లింగ నిర్ధారణకు పాల్పడరాదని ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే తొలిసారి రూ.10 వేలు జరిమానాతో పాటు 3 సంవత్సరాలు కారాగార శిక్ష ఉంటుందని అలాగే ఈ చర్యలకు మళ్ళీ పాల్పడితే శిక్షలు తీవ్ర స్థాయి లో ఉంటాయని హెచ్చరించారు. శ్రీకాళహస్తి నందు ప్రమాదకరంగా వేయి మంది మగ శిశువులకు 629 ఆడ శిశువులు మాత్రమే జన్మిస్తున్నారని శ్రీ కాళహస్తి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులందు విచారణ కమిటీ వేసి కారణాలు విశ్లేషించి పూర్తి నివేదికను నాలుగు వారాల లోపు సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశిస్తూ జిల్లా లో స్కానింగ్ సెంటర్ల పైన నిఘా పెంచి ఎక్కడైనా లోపాలుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్ హోమ్స్, వైద్యులు ఈ చట్టాన్ని కచ్చితంగా పాటించాలని, రిజిస్ట్రేషన్లు, రికార్డులు పకడ్బందీగా నిర్వహించకపోతే లైసెన్స్ రద్దు చేసి, నేర కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఆడపిల్ల జననాన్ని రక్షించడం, లింగ వివక్షను అరికట్టడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యతని కలెక్టర్ పేర్కొన్నారు. మారుమూల గ్రామాలలో ఉన్న ప్రజలకు పిసిపిఎన్డిటి చట్టం అమలుపరచు విధానం పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి మరింత బలోపేతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బాల కృష్ణ నాయక్, డిసిహెచ్ఎస్ డా. ఆనందమూర్తి, డిఐఓ డాక్టర్ శాంతకుమారి, ఇతర అధికారులు, ఎన్జిఓ మెంబెర్స్, కమిటీ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

రైతులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి) కూడా రైతులకు సరఫరా చేయలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రాంతంలో పంటలకు ఎలాంటి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నట్లు చెప్పారు. రైతు సమస్యలపై ఆందోళన చేస్తే పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేయడం దారుణం అన్నారు. కొందరు యూరియాను బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్న పట్టించుకునే నాధుడు లేడన్నారు. మామిడికి గిట్టుబాటు కల్పిస్తామని మాయమాట చెప్పిన ప్రభుత్వం నేటికీ రైతులకు ఒక పైసా కూడా జమ చేయలేదు అన్నారు. రైతు సమస్యలు పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. చిత్తూర్ వైసిపి ఇన్చార్జ్ విజయ నంద రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మామిడి రైతులు ఈ ప్రభుత్వ విధానాల వల్ల భారీగా నష్టపోయారని, ఏ ఒక్కరికి ఇంతవరకు మద్దతు ధర తగ్గలేదన్నారు. యూరియాను కూడా సక్రమంగా పంపిణీ చేయలేని ఈ ప్రభుత్వం రైతు సమస్యలను ఎలా పరిష్కరిస్తుందని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతు సమస్యలపై చిత్తూర్ ఆర్డీవో శ్రీనివాసులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు మాజీ ఎమ్మెల్యేలు సునీల్ కుమార్ , లలిత కుమారి, మాజీ జడ్పీ చైర్మన్ కుమార్ రాజా, చిత్తూర్ డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, జీడి నెల్లూరు ఇన్చార్జి కృపా లక్ష్మి, నేతలు శిరీష రెడ్డి హారని రెడ్డి, జ్ఞాన జగదీష్ ప్రవీణ్ రెడ్డి తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదాతను మోసగించింది గత వైసీపీ ప్రభుత్వమే

గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు

పంటల బీమా పేరుతో రైతులను జగన్ మోసం చేశాడు : ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: వైసీపీ పాలనలో రైతులు నరకం అనుభవించేలా చేశారని యూరియా కోసం రైతులు రాత్రిళ్లు క్యూలైన్లలో నిలబడ్డారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యేబొజ్జల సుధీర్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ ఉచిత పంటల బీమా పేరుతో రైతులను మోసం చేవాడనిఉద్యానపంటలకు మద్దతు ధరలు ప్రకటించినా ఒక కేజీకూడా కొనలేని చేతకాని వాడు జగన్ అని మండిపడ్డాడరు. వ్యవసాయ, పశుసంవర్ధక మత్స్యరంగాలను సర్వనాశనం చేసి న ఏడు కూటమి ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడపుకుంటున్నాడని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ క్షణక్షణం పనిచేస్తోందని రైతులు ఇబ్బంది పడకుండా యూరియా, వితనాలు, బీమా, మద్దతు ధరలతో సాయం అందిస్తోందన్నారు. రైతు సంక్షేమమే తమ

ప్రధాన ధ్యేమని ఎమ్మెల్యే తెలిపారు.

సరళీకతంగా యూరియా సరఫరా: వైసీపీ ప్రభుత్వ హయాంలో యూరియా కొరతతో రైతులు నానా ఇబ్బందులుపడ్డారని తెలిపారు. ఈ ఏడాది 81వేల హెక్టార్లలో అధికంగా పంటలు వేయడం వ్యవసాయంలో యూరియా వాడకాన్ని తగ్గించమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం వలన రైతులు భయ పడి భవిష్యత్తు అవసరాల కోసం యూరియాను అధికంగా కొనుగోలు చేయడం వలన డిమాండ్ అనూహ్యంగా పెరిగిదన్నారు. మధ్యలో ఒక నెల డ్రైస్పెల్ వచ్చి తరువాత ఒకేసారి వర్షాలు విస్తారంగా పడటం వలన ఎరువుల వసరం పెరిగి యూరియా సరఫరాపై ఒత్తిడి పెరిగిందన్నారు. సీఎం.చంద్రబాబునాయుడు కషితో కేంద్ర ప్రభుత్వం అదనంగా యూరియా రాష్ట్రానికి కేటాయించారన్నారు. దీంతో పూర్తిస్థాయిలో రైతులకు యూరియాఅందుబాటులో ఉందన్నారు.

సముద్ర తీర ప్రాంతాల వద్ద భద్రత

ఏర్పాట్లును పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: సముద్ర తీర ప్రాంతాల వద్ద భద్రత ఏర్పాట్లను అధికారుల సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు కలెక్టర్ జిల్లా స్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ చైర్మన్ హోదాలో కలెక్టర్ మాట్లాడుతూ.. డిప్యూటీ ఎస్పి కోస్టల్ సెక్యూరిటీ పోలీస్, విశాఖపట్నం వారు సూచించిన మేరకు కోస్టల్ పోలీస్ స్టేషన్ దుగ్గరాజుపట్నం కు సంబంధించిన కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ మరమ్మత్తులకు, కాంపౌండ్ వాల్ నిర్మాణం అంశాలకు, నిధులను అందుబాటు మేరకు పరిశీలించి అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లేటప్పుడు తమ వెంట ఆధార్ కార్డు, బయోమెట్రిక్ కార్డు తీసుకొని వెళ్లేలా చర్యలు చేపట్టడంతో పాటు వారికి అవగాహన కల్పించాలని జిల్లా మత్స్య శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. తూపిలి పాలెం, దుగ్గరాజపట్నం బీచ్ లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మెరైన్ పోలీసు అధికారులకు సూచిస్తూ దానికి అవసరమయ్యే నిధులను సమకూరుస్తామని తెలిపారు. మన రాష్ట్రానికి చెందిన బోట్లు గుర్తించడానికి వాటికి నిబంధనల మేరకు కలర్ కోడింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా మత్స్య శాఖ వారు కోస్టల్ సెక్యూరిటీ అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు అవసరం మేరకు సముద్రంపై అక్రమంగా చేపల వేట జరగకుండా జాయింట్ పెట్రోలింగ్ చేయాలని సూచించారు. తమిళనాడు నుండి మత్స్యకారులు మెకనైజడ్ బోట్లతో అక్రమంగా మన వైపు ఉన్న సముద్ర జలాల్లో చేపలు పట్టడం జరుగుతోందని అధికారులు తెలుపగా సదరు అంశం ప్రభుత్వం దృష్టికి పరిష్కార దిశగా తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ డిప్యూటీ ఎస్పీ జె వెంకటరమణ, డిప్యూటీ ఎస్పీ కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ జి. బాలిరెడ్డి, కస్టమ్స్ ప్రివెం టివ్ డివిజన్ తిరుపతి అసిస్టెంట్ కమీషనర్ కె. విజయ కుమార్, కోస్ట్ గార్డ్ అధికారి పీ కే సురేష్, జిల్లా మత్స్యశాఖ అధికారి రాజేష్, మెరైన్ పోలీస్ అధికారులు మాలకొండయ్య, అంజి రెడ్డి, కృష్ణపట్నం పోర్ట్ కన్జర్వేటర్ బివిఎల్ నరసింహులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,B. SUDHARSAN, S/o. Late B. CHANGAIAH, residing at D.No. 20-1-91E, Maruthi Nagar. Korlagunta, Opp: Eletrical Office, Tirupati Urban, Tirupati Dist-517501,A.P. hereby declare that my original Name is **BEERAM SUDHARSAN** as per my Pan Card, Voter Id Card and Aadhar Card. However, due to an over sight my Name appears as **BEERAM SUDHARSAN** in passport (No. H5019979)Both Names to me alone. and there is no other person involved this information is for all concerned.

పంచాయతీల పురోగతిపై శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం పంచాయతీ పురోగతిపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. చిత్తూరు జిల్లా ప్రజా పరిషత్ ఆదేశాల మేరకు పంచాయతీ పురోగతి సూచికలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేంద్ర బాలాజీ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి, పంచాయతీల ప్రగతి సూచికల అమలు పద్ధతులు, పర్యవేక్షణ విధానాలపై అవగాహన కల్పించడానికి ఈ శిక్షణా కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో తర్ఫీదు పొందిన శిక్షకులు విజయ,రాము,గణేష్ రిసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరించి, పంచాయతీ పురోగతి సూచికల అంశాలను సమగ్రంగా వివరిస్తూ శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా శిక్షణకు హాజరైనవారి హాజరును నమోదు చేసి, శిక్షణా నివేదికను డిపిఆర్‌సికు పంపనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి ఆనందబాబు, ఉపమండల అభివృద్ధి అధికారి నాగర్జున రెడ్డి,పశుసంవర్ధక శాఖ అధికారి డా.వెంకట సాయి, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రమాదేవి, ఏ పీ ఓ హరినాథ్ , ఏపిఎం లలిత, ఎం ఆర్ సి సురేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ, మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

యూరియా కొరత వైసీపీ డ్రామా

- టీడీపీ నేత జయచంద్రనాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: యూరియా కొరత వైసీపీ డ్రామా అని మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్, టీడీపీ సీనియరు నేత జయచంద్రనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తొట్టంబేడులో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని వైసీపీ నాయకులు సరికొత్త నాటకానికి తెర తీశారన్నారు. రైతు పోరు పేరిట సరికొత్త డ్రామా ఆడారన్నారు. వైసీపీ కేవలం రైతులని రెచ్చగొట్టడానికి... తమ పేటీఎం బ్యాచ్ తో తప్పుడు పోస్టులు, ప్రచారం చేస్తోందన్నారు. అనంతపురంలో ఈ నెల 10వ తేదీన సూపర్ సిక్స్- సూపర్ హిట్ కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి జడుసుకొని రైతుల పేరుతో సరికొత్త నాటకానికి తెర తీస్తున్నారన్నారు. వైసీపీ కార్యకర్తలే ఖాళీ పురుగుల మందుల డబ్బాలో మద్యం పోసుకుని తాగి రైతులు ఆత్మహత్యాయత్నం చేస్తున్నట్టు పెద్ద ఎత్తున వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారన్నారు. ఈ విషయం ప్రజలు బాగా గమనించారన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల్ని కనీసం పట్టించుకోలేదన్నారు. రైతును దగా చేసిన జగన్మోహన్ రెడ్డి నేడు రైతుల పక్షాన మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. బంగారుపాళెంలో మామిడి రైతుల పరామర్శ పేరుతో మామిడికాయల్ని రోడ్డుపై పోసి ట్రాక్టర్లో తొక్కించినటువంటి పెద్దమనిషి నేడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఉల్లి రైతులకు రూ.1,500లు గిట్టుబాటు ధర కల్పిస్తూ ఉంటే... ఉల్లి రైతుల పక్షాన నకిలీ కన్నీరు కారుస్తున్న నకిలీ రైతు జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా అదనంగా కేంద్రం నుంచి యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ తీసుకువచ్చి నిల్వ ఉంచి ప్రతి రైతుకి అందిస్తుంటే... ఈ లెక్కలు తెలియని జగన్మోహన్ రెడ్డి పిచ్చివాగుడు వాగుతున్నాడన్నారు. యూరియా కొరత పైన కానీ... ఉల్లి రైతుల గిట్టుబాటు ధర గురించి కానీ...చర్చించే దమ్ముంటే జగన్ అసెంబ్లీకి రావాలని జయచంద్రనాయుడు సవాల్ విసిరారు. రైతులు జగన్ ను, వైసీపీని నమ్మే పరిస్థితి లేదన్నారు.

మండల సర్వేయర్ భానుమతి సస్పెండ్

విశాలాంధ్ర-వెదురుకుప్పం:మండల సర్వేయర్ భానుమతి పై సస్పెన్షన్ విధిస్తూ జిల్లా భూముల సర్వే మరియు రికార్డుల అధికారి జయరాజ్ ఉత్తర్వులు జారీచేశారు. వెదురుకుప్పం మండలం మాకమాంబాపురం కు చెందిన జగదీశ్వర్ రెడ్డి దేశ రక్షణ శాఖలో జవాన్ గా విధులు నిర్వహిస్తూ వున్నారు.ఇదే మండలం చెంచుగుడి రెవెన్యూ లెక్కదాఖలలో సర్వే నెంబర్ 177 లో కొంత దరఖాస్తు భూమి లో మామిడి పంట చేసుకున్నారు.అయితే బ్లాక్ సబ్ డివిజన్ చేసుకోవడానికి మండల సర్వేయర్ బానుమతిని సంప్రదించారు.రికార్డులు సిద్ధం చెయ్యడానికి 84 వేలు తీసుకున్నారని,అయినా సుమారు రెండు సంవత్సరాలుగా తిప్పుకుంటున్నారని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ద్వారా బాధితుడు పిర్యాదు చేసారు. విచారణ అనంతరం ఆమెపై సస్పెన్షన్ వేటు విధించినట్లు ఉత్తర్వులు జారీచేశారు.తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని అందులో పేర్కొన్నారు.

సుబ్రమణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం స్కంద పుష్కరిణి కుమారగిరి పై వెలసి ఉన్న వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో మంగళవా రం ఉదయం ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసా దాలు పంపిణీచేశారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు.

రైతులకు అండగా.. అన్నదాత పోరు..!

- -రైతుకు బాసటగా నిలిచిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ..
- - చంద్రగిరి, తిరుపతి నుంచి భారీ ఎత్తున తరలి వచ్చిన నేతలు
- - తిరుపతి ఆర్.డి.ఓ కు వినతి పత్రం ఇచ్చిన భూమన అభినయ్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : కూటమి ప్రభుత్వం రైతులకు చేసిన మోసం, ఎరువుల కోసం అన్నదాతలు పడుతున్న బాధలు పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు రోడ్డెక్కారు. రైతన్నలకు బాసట గా నిలిచి అన్న దాత పోరును చేపట్టారు.. తిరుపతి చంద్రగిరి నియోజక వర్గాలు నుంచి ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. యూరియా కొరతతో రైతులు పడుతున్న బాధలను బహిర్గతం చేశారు.. అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ఎండగడతామని హెచ్చరించారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు తిరుపతి ఆర్డీఓ కార్యాలయం వద్ద మంగళ వారం చెపట్టిన అన్నదాత పోరు విజయవంతమైంది. చంద్రగిరి నియోజక వర్గం నుంచి జిల్లా పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరు అవగా తిరుపతి నుంచి భూమన అభినయ్ రెడ్డి వచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను, ఎరువుల కొరత, గిట్టు బాటు ధరలు లేక రైతన్నలు పడుతున్న బాధలను బహిర్గతం చేశారు. అన్నదాతలు తమ కష్టాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటే కూడా వారిపై కేసులు పెడతామని బెదిరించే దుస్థితికి కూటమి సర్కారు దిగజారడం దుర్మార్గమన్నారు.అన్నదాతలకు న్యాయం జరిగేంత వరకు జగనన్న నాయకత్వంలో పోరాడుతామన్నారు. గతంలో రైతులు రబీ, ఖరీఫ్ సీజన్లలో వ్యవసాయ పనులు ప్రారంభించక ముందే పెట్టుబడి సాయం కింద అప్పటి ముఖ్య మంత్రి జగనన్న ప్రతి రైతు బ్యాంకు ఖాతాకు రూ.7,500 జమ చేసేవారని గుర్తు చేశారు. మాయ మాటలు చెప్పి కూటమిగా అందలం ఎక్కిన మూడు పార్టీలు రైతన్నలను నిలువునా ముంచేశాయని విమర్శించారు. పెట్టుబడి సాయం మాట దేవుడెరుగు అవసరమైన ఎరువులు కూడా సరఫరా చేయలేక ఇబ్బందులు కలిగిస్తోందని విమర్శించారు. కేంద్రం నుంచి వచ్చే యూరియాను రైతులకు కాకుండా బ్లాక్ మార్కెట్ కు తరలించి జేబులు నింపుకునే దుర్మార్గపు ప్రభుత్వానికి పోయేకాలం వచ్చిందని దుయ్యబట్టారు. యూరియా కోసం ఎదురుచూసే రైతులకు అర చేతిలో వైకుంఠాన్ని చూపుతోందని ఆరోపించారు.వరి వంగడాలు చేతబట్టుకుని.. రైతులు పడే బాధలు, పంట సాగులో తలెత్తే సమస్యలపై చేపట్టిన అన్నదాత పోరుకు భూమన అభినయ్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు వరి వంగ డాలను చేత పట్టుకుని ఆర్డీఓ కార్యాలయం వద్దకు రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పార్టీ నేతలు, కార్యకర్తలు సైతం రైతు సంక్షేమం కోసం పోరుబాటలో పాలు పంచుకున్నారు. తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష, తిరుపతి జిల్లా రైతు విభాగం అధ్యక్షులు మల్లం చంద్రమౌళి రెడ్డి, తిరుపతి నగర పార్టీ అధ్యక్షులు మల్లం రవి చంద్రా రెడ్డి, చంద్రగిరి నియోజక వర్గం రైతు విభాగం అధ్యక్షులు భాస్కర్ నాయుడులు రైతు సమస్యలపై తమదైన శైలిలో వినూత్నంగా నిరసన తెలిపారు. చంద్రగిరి మండలం పార్టీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి రైతులు సాగు కోసం ఉపయోగించే మడకకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రంగు ను అలంకరించి బహుమతిగా అందించారు. వందలాదిగా పార్టీ శ్రేణులు హాజరు..వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు చంద్రగిరి, తిరుపతి నియోజక వర్గాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు వందలాదిగా తరలి వచ్చారు. రైతు కష్టాలు తీర్చాలని డిమాండ్ చేస్తూ చేసిన పోరాటానికి గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యకర్తలు, రైతులు తరలి రావడంతో ఆర్డీఓ కార్యాలయం కిటకిటలాడింది.

రాహు-కేతు పూజల్లో మల్కాజిగిరి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో మంగళవారం తెలంగాణ రాష్ట్రం మల్కాజగిరి శాసనసభ్యులు మల్లారెడ్డి కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. అంతకు మునుపు ఈయనకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. రాహు-కేతు పూజల అనంతరం మల్లారెడ్డికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజ యస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఈవో మోహన్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణ్ యాదవ్, ఏపీఆర్వో రవి తదితరులు పాల్గొన్నారు.

తడ కండ్రిగ మాజీ సర్పంచ్ మృతి

- పలువురు సంతాపం

విశాలాంధ్ర - తడ : తడ కండ్రిగ మాజీ సర్పంచ్ బోడి లింగాలపాడు వేణు గోపాల్ రెడ్డి సోమవారం రాత్రి మృతి చెందడం తో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నిలవల విజయశ్రీ తో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ మరియు పలువురు తెలుగుదేశం నాయకులు సంతాపం తెలియజేశారు. తడ కండ్రిగ పంచాయతీలో మూడు సార్లు సర్పంచ్ గా ఎన్నికై తడ కండ్రిగ అభివృద్ధికి ఎంతో పాటు పడిన నాయకుడిగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వేణుగోపాల్ రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందడంతో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. తెలుగుదేశం మాజీ శాసనసభ్యులు పరస వెంకటరత్నం తో పాటు నియోజకవర్గంలోని పలువురు తెలుగుదేశం నాయకులు బొమ్మన పలని , బొమ్మన శ్రీధర్ బొమ్మన ఏకాంబరం పూడి సెల్వం, ఆకు తోట రమేష్ తదితరులుఆయన మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ముక్కంటి అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి కావలి వాస్తవ్యులు కొండపి నాగలక్ష్మి అనే భక్తురాలు మంగళవారం రూ.1,00,116 విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఈవో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అపోలో యూనివర్శిటీలో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

విశాలాంధ్ర - చిత్తూరు : అక్షరాస్యత విలువలను ప్రతిబింబిస్తూ ది అపోలో యూనివర్శిటీ స్టూడెంట్స్ ఫోటోగ్రఫీ క్లబ్, రీడర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం %2025ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ "భారతదేశం వంటి బహుభాషా దేశంలో అక్షరాస్యత ఒక సవాలు మాత్రమే కాకుండా ఒక ప్రత్యేకమైన అవకాశం కూడా. ప్రతి భాషా జ్ఞానం మన సంస్కృతిని మరింత సంపన్నం చేస్తుంది. నేటి ఆధునిక సమాజంలో సాంప్రదాయిక అక్షరాస్యతతో పాటు డిజిటల్ లిటరసీ, హెల్త్ లిటరసీ, సైన్స్ లిటరసీ వంటి అంశాలను అవగాహన చేసుకోవడం అత్యంత అవసరం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ జగదీషన్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎం. జీవన్‌కుమార్, డాక్టర్ నాగేశ్వరరావు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భం గా డాక్టర్ జీవన్‌కుమార్ బహూకరించిన ప్రముఖ రచయితల పుస్తకాలను వైస్ ఛాన్సలర్ డాక్టర్ వినోద్‌భట్,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజుచేతుల మీదుగా రీడర్స్ క్లబ్‌కు అందజేశారు.

విద్యార్థులు నేల ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి

ఎస్.టీ.ఎల్ ఏవో పుష్పాంజలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : భవిష్యత్ తరాలకు భూసార పరిరక్షణపై విద్యార్థులను సుస్థిర వ్యవసాయానికి పరిజ్ఞానంగల రాయబారులుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం అంటూ సాయిల్ ప్రయోగశాల వ్యవసాయ శాఖ అధికారి పుష్పాంజలి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పూడి ధనంజయ అధ్యక్షతన మండల వ్యవసాయ శాఖ అధికారి షణ్ముగం ఆధ్వర్యంలో పి ఎమ్ ఆర్ కె వి వై పథకం కింద స్కూల్ సాయిల్ హెల్త్ కార్యక్రమం విద్యార్థులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మట్టి పరీక్షల ప్రయోగశాల వ్యవసాయ శాఖ అధికారి పుష్పాంజలి విద్యార్థులతో వ్యవసాయం కనుమరుగు కాకుండా బాల్య దశలో నుంచి భావితరాలకు వ్యవసాయంపై అవగాహన కల్పించడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తూ పాఠశాల దశలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 8,9, మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు మట్టి నమూనాలు తీసే పద్ధతిని సిద్ధాంత పరంగా వివరించి మరియు ప్రయోగాత్మకంగా వివరించారు. భారత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం పాఠశాలలో ప్రాక్టికల్ గా వ్యవసాయ విద్యను అందించడంతోపాటు విద్యార్థులకు నేల ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండేలా పాఠశాలలో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేసి విద్యార్థులకు స్థిరమైన వ్యవసాయ పద్ధతులు ఎరువులు సరైన వినియోగంపై శిక్షణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ టి సి ఏవో శ్రీనివాసులు, కె.వి.కె ల్యాబ్ టెక్నీషియన్ ప్రియాంక, వ్యవసాయ విస్తరణ అధికారి రేవతి, పాఠశాల సిబ్బంది సైన్స్ టీచర్‌శివప్రసాద్, తెలుగు మాస్టర్ పేర్నేటి సుబ్బారావు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎంపీటీసీ మృతి

విశాలాంధ్ర -ఓజిలి: మండలంలోని ఆర్మీని పాడు ఎంపీటీసీ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంట మడుగు రఘురామరాజు(68)) మంగళవారం తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో గుండెపోటుతో మృతి చెందినట్లు ఆయన బంధువులు తెలియజేశారు. ఆయన పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వైసీపీ నాయకులు నేదురు మల్లి రాం కుమార్ రెడ్డి శ్రద్ధాంజలి కట్టించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా సంజీవయ్య మాట్లాడుతూ రఘురామరాజు రాజకీయ జీవితంలో ప్రజలకు ఎన్నో సేవలందించారని ఆయన తెలియజేశారు. ఆయన మృతి పట్ల ఆర్మీనిపాడు గ్రామంలో ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారు.

రిటైర్డ్ మిలటరీ ఉద్యోగి అల్లాబక్షు మృతి

విశాలాంధ్ర - పూతలపట్టు : దేశ ప్రజల కోసం ప్రాణాలను కూడా లెక్కచేయకుండా మిలిటరీ నందు పనిచేసే పదవి విరమణ చేసిన పూతలపట్టుకు చెందిన సయ్యద్ అల్లాబక్షు సోమవారం రాత్రి మృతి చెందిన దంతో ఆయనకు పలువురు మంగళవారం నివాళులు అర్పించారు ఆయనతోపాటు మిలిటరీలో పనిచేసే పదవి విరమణ పొందిన బెంగళూరు చెందిన పదిమంది పూతలపట్టుకు వచ్చి అతని పార్థవదేహానికి జాతీయ జెండాను కప్పి జోహార్లు అర్పించారు అనంతరం అతని కుమారుడు సయ్యద్ ఖాజా అతని కుమార్తెలను వాళ్ళు ఓదార్చి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారికి భరోసా ఇచ్చారు.

రైతులందరికీ యూరియా అందించాలి

.... ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ , నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ....

విశాలాంధ్ర - గూడూరు : యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు సమస్యలను అధికారులకు తెలిపేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నదాత పోరు కార్యక్రమం ఏర్పాటు చేస్తే ప్రభుత్వం పోలీసుల ద్వారా అనేక కాంక్షలు విధిస్తుందని గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల ఎంతో సంతోషంగా ఉన్నారని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరీగా మురళి , వెంకట గిరి నియోజక వర్గ ఇంచార్జీ నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.గూడూరు పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ మేరిగమురళి, నాయకులు నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి , నియోజకవర్గం లోని మండలాల నాయకులు రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు .ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగ మురళి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని నేడు యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యలను తెలిపేందుకు కార్యక్రమం నిర్వహిస్తుంటే పోలీసులు అనేక ఆంక్షలు విధించడం మంచి పద్ధతి కాదని రైతులు తీవ్రవాదులు కాదని అన్నారు. గెలిచిన మొదటి సంవత్సరంలో రైతులకు అన్నదాత సుఖీభవ నగదు ఇవ్వలేదని ఈ సంవత్సరం ఇచ్చారని గుర్తు చేశారు. అనంతరం నాయకులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క సమయంలో వ్యవసాయం చేస్తూ ఉంటారని మన ప్రాంతంలో ఇప్పుడు రైతులకు యూరియా అందడం లేదని అన్నారు .యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిపోతుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని రైతుల కష్టాలు ప్రభుత్వానికి తెలిపేందుకు ప్రతిపక్షం కార్యక్రమం నిర్వహిస్తుంటే అనేక ఆంక్షలు విధించడం బాధాకరమని అన్నారు. ఏడాదిన్నర కాలంలోనే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల కష్టాలు తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి ,కోడూరు మీరా రెడ్డి , కోడూరు కల్పలత ,బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయ్ కుమార్ రెడ్డి , ఎంపీపీ గురవయ్య ,భక్తవత్సల రెడ్డి, సంపత్ రెడ్డి ,నందవరం సుబ్బారావు, సుభాన్, సునీల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు .

ఏఐని సద్వినియోగం చేసుకోండి : గుడ్లూరు మయూర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సును వినియోగించుకోవాలని ఎంజీఎం విద్యా సంస్థల డైరెక్టరు గుడ్లూరు మయూర్ కోరారు. ఎంజీఎం విద్యాసంస్థల్లో ఏఐ కోర్సులను ఛైర్మన్ గుడ్లూరు మల్లిఖార్జుననాయుడు చేతుల మీదు గా ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టరు గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏఐ కోర్సును వినియోగించుకో వాల న్నారు. రానున్న రోజుల్లో ఏఐ కోర్సు మానవాళికి ఎంతో ఉపయో గపడుతుందన్నారు. విద్యార్థులు పాఠశాల దశ నుంచి ఏఐ రోబోటిక్ కోర్సును నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నతమైన చదువులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో ఏఐ రోబోటిక్స్ ను వినియోగిస్తారని... తద్వారా తక్కువ సమయంలో ఎక్కువ పని చేయగలుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ సుబ్బరత్నం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిరత్నంనాయుడు పాల్గొన్నారు.

నిధులు దుర్వినియోగంపై వివరణ తీసుకోకుండా విచారణ సబబేనా?

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసి రామయ్య నిలదీత

విశాలాంధ్ర-సత్యవేడు: చెరివి పంచాయతీలో 50 లక్షల రూపాయలు నిధులు దురునియోగంపై కనీసం వివరణ తీసుకో కుండా దీనిపై విచారణ చేయడం సబబేన అంటూ సంబంధిత ఎంపీటీసీ రామయ్య అధికారులను నిలదీశారు.మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమ అధ్యక్షతన,ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో మండల సర్వసభ సమావేశం జరిగింది.ముఖ్య అతిథిగా జడ్పిటిసి విజయలక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా చెరివి పంచాయతీలో నిధుల దుర్వినియోగం సంబంధించి తనపై వచ్చిన ఆరోపణల అంశాన్ని ఎంపిటిసి రామయ్య లేవనెత్తారు. పంచాయతీ పరిధిలో 2014 నుంచి 2024 వరకు దాదాపు 50 లక్షల రూపాయలు దుర్వినియోగం అయినట్టు గ్రామస్తుల్లో ఒకరి నుంచి అందిన ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ చేపట్టారన్నారు. అయితే విచారణ నేపథ్యంలో కనీసం తనకు సమాచారం ఇవ్వకుండా, నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోకుండా డివిజనల్ పంచాయతీ అధికారి ఏకపక్షంగా విచారణ చేయడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పైగా తాను సర్పంచ్గా ఉన్న హయాంలో జరిగిన పనులకు సంబంధించి యం.బుక్కులు,రికార్డులు పరిశీలించకనే ఆరోపణ చేయడంపై ఇంచార్జ్ ఈవో అండ్ ఆర్ డి మునిరవి కుమార్ను నిలదీశారు.నిధుల దుర్వినియోగానికి సంబంధించి తనపై వచ్చిన ఆరోపణపై నిగ్గు తేల్చకపోతే విచారణ చేపట్టి తన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న వారిపై పరువు నష్టం కేసు వేయడానికి కూడా వెనుకాడనని ఆయన తేల్చి చెప్పారు. అయితే దీనిపై ఇన్చార్జి ఈవో అండ్ ఆర్ డి ముని రవికుమార్ స్పందిస్తూ డివిజనల్ పంచాయతీ అధికార రావడం వల్ల స్థానిక అధికారులు విచారణకు హాజరు కావడం తప్పనిసరి అన్నారు .కానీ నిధులు దుర్వినియోగానికి సంబంధించి విచారణ పూర్తి కాలేదు అన్నారు.రికార్డుల పరిశీలనపై సమగ్ర విచారణ తర్వాత నిధులునియోగం ఆరోపణలపై స్పష్టత వస్తుందన్నారు.దీనిపై వాడి వేడిగా రగడ మొదలు కావడంతో ఎంపీపీ ప్రతిమ జోక్యం చేసుకొని ఎంపీటీసీ రామయ్యకు సర్ది చెప్పడంతో యధావిధిగా పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు సమస్యలను లేవనెత్తారు. విద్యాశాఖ చర్చలో దాసుకుప్పం సర్పంచ్ రవిరెడ్డి జోక్యం చేసు కొని చెన్నేరి పాఠశాలలో స్వీపర్గా పనిచేస్తున్న నాగలాపురం మండ లానికి చెందిన మహిళను తొలగించి స్థానిక మహిళకు అవకా శం కల్పించాలని ఎంఈఓ టు ఉషాకు విన్నవించారు. హౌసింగ్ శాఖ చర్చలో డిఈ శేషగిరి మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పక్కా గృహాలను 2026 మార్చి లోపు పూర్తి చేసుకోకుంటే తదుపరి బిల్లులు రావు అన్నారు.వ్యవసాయ శాఖ చర్చలో ఏవో మురళి మాట్లాడుతూ మండలంలోని రైతులకు ప్రస్తుతం 22.5 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు.సభ ప్రారంభం కాగానే ఇటీవల మృతి చెందిన వైస్ ఎంపీపీ సరోజినీకి సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.ఈ సమావేశంలో మండల పరిషత్తు సీనియర్ అసిస్టెంట్ హేమభూ షణం,వైద్యులు విద్యాసాగర్,క్రిస్టల్ దాస్, వెలుగు ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్,ఉపాధి ఏపీవో విజయ భాస్కర్, ఇంచార్జ్ ఆర్ఐ సురేష్,పలువురు ఎంపీటీసీలు,సర్పంచులు,అధికారులుపాల్గొన్నారు.

చీకటి రోజుకు రెండేళ్లు.. చంద్రబాబు నాయకత్వమే రాష్ట్ర అభివృద్ధికి నూతన శక్తి

– చలి చీమల సుబ్రహ్మణ్యం నాయుడు

విశాలాంధ్ర – గుడిపాల: సుమారు నాలుగు లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ అందించి, వేల మంది యువతలకు ఉద్యోగ అవకాశాలను కల్పించిన ప్రభుత్వ స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులను దుర్వినియోగం చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని అరెస్ట్ చేసిన చీకటి రోజులకు ఈ నెలలో రెండు సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఈ విషయంలో రాష్ట్ర ప్రజలు, దేశీయంగానే కాక ప్రపంచంలోని తెలుగువారంతా తీవ్ర ఆగ్రహంతో వైకాపా నైన ప్రముఖ నాయకత్వాన్ని ఖండించిన సంగతి తెలిసిందే. గుడిపాల మండల ప్రెసిడెంట్ చలి చీమల సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ "దేశంలోనే విజన్ కలిగిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మాత్రమే. ఏపీ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా నిలబడిన ఆయనే రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి మార్గంలో నడిపిం చగలరు. అందుకే ప్రజలు 2024 ఎన్నికల్లో జగన్ నేతృత్వంలోని వైకాపాపై గట్టి మెజారిటీతో తిరస్కారమిచ్చి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి మద్దతివ్వడం గర్వకారణం" అని పేర్కొన్నారు. అంతేకాక, సీఎం చంద్రబాబు గారి చొరవతో తిరుపతి–షిర్డీ మధ్య రెగ్యులర్ రైలు సేవను ప్రారంభించడం, యూరియా పొదుపు చర్యల్లో కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం జరుపుతూ రైతులకు అవసరమైన యూరియా సరఫరాను తక్షణమే అందించడం వంటి ప్రభుత్వ చర్యలను ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం నాయుడు గౌరవంగా గుర్తుచేశారు ఒక్క ఫోన్ కాల్తో 50 వేల టన్నుల యూరియాను ఆంధ్రకు సిద్ధం చేసిన ఘనత చంద్రబాబు నాయుడు గారిది. వైకాపా నేతలు ప్రజాస్వామ్య వ్యవస్థను కౌండిలించుకుని రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను అవరోధించడానికి అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వైకాపాపై ప్రజల గట్టిపాటి బుద్ధిప్రయోగం వెల్లడైందని అన్నారు.

అభివృద్ధి వైపు నిలవండి... అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

పంచాయతీ అభివృద్ధి పురోగతిపై సమావేశం!

విశాలాంధ్ర - పూతలపట్టు : పంచాయతీల అభివృద్ధి పురోగతి పై మంగళవారం ఉదయం పూతలపట్టు మండల అభివృద్ధి సమావేశ మందిరంలో ఒకరోజు అధికారుల వర్క్ షాపు జరిగింది. ఈ సందర్భంగా ఏ కార్యక్రమానికి హాజరైన జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు మాట్లాడుతూ ఆర్‌జిఎస్ఆర్ యాక్షన్ ప్లాన్ గురించి అక్కడికి వచ్చిన సర్పంచులు కార్యదర్శులకు వివరించారు అనంతరం ఎంపీడీవో నాగరాజ్ ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధి పురోగతిపై జరిగే సమస్యలను ప్రజలకు చేరువయ్యే విధంగా చూడాలని వాళ్ళని కోరారు పరివర్తన వ్యాప్తి పై జరిగిన సదస్సులో భవన నిర్మాణాలు అనుమతులు విద్యుత్ డ్రింకింగ్ వాటర్ సరఫరా డ్రైనేజీలు మౌలిక వసతుల గురించి వివరించారు సూచిక పి .ఏ. ఐ .వర్షన్ 2.0. పాయిం ట్ జీరో పై వర్క్ షాపు జరిగింది. ప్రస్తుత రోడ్డు ప్లాన్లు ప్రకారం రోడ్లు అమలు చేయడం భవిష్యత్తులో న్యాయబద్ధమైన లావాదేవీలు సులభమైన రిజిస్ట్రేషన్లు రెగ్యులరైజేషన్ చేయించడం వంటిపై అవగాహన కల్పించారు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో యు. డి .ఏ .ఎస్ .జి ఎం. ఆర్‌జెసి. ఆర్‌డిఏఎన్. పిఎంపిఎల్. వైసిఓఆర్ఎయుడిహెచ్.ఎంపి2 డిపి. పరిధిలో గ్రామపంచాయతీ ఐఏ ఎల్ఏ జె పై చర్చించారు కార్య్రక్ర ˘మంలో ఎంపీపీ కుమారి. జడ్పీటిసి .దేవిక .స్థానిక సర్పంచ్ . మాసెలా మణి. కార్యద ర్శులు. చంద్రమౌళి. అనిత. వ్యవసాయ అధికారిని మధుర వాణి. ఉపాధి సిబ్బంది సచివాలయ సిబ్బంది మండలంలోని వివిధ పంచా యతీ కార్యదర్శులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ఎంపీడీవో సిబ్బంది శ్యామ్ కుమార్.హేమ చంద్ర.వివిధ శాఖలకు చెందిన అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దళిత పోరాట యోధులు కోదండ పాణి మృతి

విశాలాంధ్ర - పూతలపట్టు: దళిత పోరాటయోధుడు బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకుడు కోదండ పాణి మృతి చెందడం చాలా బాధాకరమని పూతలపట్టు మండలంలోని పలువురు దళిత నాయకులు ఆయనకు మంగళవారం ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయ కులు కోదండ పాణి సోమవారం రాత్రితుది శ్వాస విడి చారు ఆయన చిత్తూరు జిల్లా నందు పూతలపట్టు నియోజ కవర్గ ఐరాల మండలం చెందిన కోదండపాణి మండలా లలో పూతల పట్టు ఐరాల తనం పల్లె బంగారుపాళ్యం తదితర మండలాల్లో దళితుల కోసం పోరాటాలు చేపట్టారు ఆయన ఆత్మ చేకూరాలని సందర్భంగా కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆశీస్సులతో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు దళిత నాయకుడు మంగళవారం ఒక ప్రకటన ఇతను పలు గ్రామాల్లో సాంస్కృతి కార్యక్రమాలు చెక్కభజనలు కోలాటాలు నేర్పేవాడు అనితెలియజేశారు.

వాంపల్లిలో మరో చోరీ

పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం వాంపల్లిలో సోమవారం రాత్రి మరో చోరీ జరిగింది. దొంగలు ఇక్కడ వరుస చోరీలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. కరణం బుజ్జమ్మ అనే అనే మహిళ ఇంటికి తాళాలు వేసి తిరుప తికి వెళ్లారు. ఇదే అదనుగా దొంగలు ఆమె ఇంటి తలుపులు పగులగొట్టి... బీరువాలో ఉంచిన మూడు సవర్ల బంగారు తీసుకెళ్లారు. వాంపల్లిలో శనివారం రాత్రి త్రిభువని అనే మహిళ ఇంటికి తాళాలు పగులగొట్టి... బీరువాలో దాచిన ఎనిమిది సవర్ల బంగారు, కొంత నగదు దొంగలు తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. అంతకు మునుపు నెల రోజుల వ్యవధిలో వాంపల్లిలో మూడు చోరీలు జరిగాయి. ప్రస్తుతం జరిగిన ఘటనతో చోరీల సంఖ్య ఐదుకు చేరింది. వాంపల్లిలో వరుస చోరీలు జరుగుతుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. తాళాలు వేసిన ఇళ్లను దొంగలు లక్ష్యంగా ఎంచుకుంటున్నారు. అంటే దొంగలకు ఈ పరిసర ప్రాంతాలపై అవగాహన కలిగి ఉన్నట్లేనని స్థానికులు అంటున్నారు. వాంపల్లిలో వరుస చోరీలు జరుగుతున్నప్పటికీ పోలీసులు నివారించలేక పోతుండటం విమర్శలకు తావిస్తోంది. ఒకరకంగా చెప్పాలంటే ఇక్కడ పోలీసులపై దొంగలదే పైచేయి అవుతోంది. వరుస దొంగతనాలు చేస్తూ పోలీసులకు దొంగలు సవాల్ విసురుతున్నారు. దీంతో స్థానికులు భయపడుతున్నారు. పోలీసు ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి వాంపల్లిలో జరుగుతున్న వరుస దొంగతనాలకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది.

5కె రెడ్ రన్ మారథాన్ విజయవంతం

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి కార్యాలయం ఆధ్వర్యంలో రెడ్ రన్ 5 కిలోమీటర్ల మారథాన్ కార్యక్రమం మంగళవారం ఉదయం 6 గంటలకు తిరుపతి భారతీయ విద్యా భవన్ గ్రౌండ్ నుండి టాటా క్యాన్సర్ హాస్పిటల్ వరకు నిర్వహించారు. ఈ మారథాన్‌లో కాలేజీ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఆర్ఆర్సి వాలంటీర్లు పాల్గొని హెచ్ఐవీ, ఎయిడ్స్ అవగాహనపై ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డా. బాలకృష్ణ నాయక్ ప్రారంభించి మాట్లాడుతూ..ఈ కార్యక్రమం ద్వారా హెచ్ఐవీ, ఎయిడ్స్ అవగాహన పెంపొందించడమే కాకుండా, సమాజంలో ఆరోగ్యంపై చైతన్యాన్ని ప్రేరేపించడంలో కీలకంగా నిలిచిందని పేర్కొన్నారు. మారథాన్ విజయవంతంగా సాగడానికి పోలీసు శాఖ ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంది. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి అధికారి డా. శైలజ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం నుండి కోటిరెడ్డి,సురేంద్ర,పుల్లయ్యపలుస్వచంద సంస్థలు, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

గౌరవ వేతన బకాయిల కోసం ఎంపీటీసీలు నిరసన

విశాలాంధ్ర- సత్యవేడు: తమకు అందాల్సిన గౌరవ వేతనం బకాయిలు సొమ్ము విడుదల చేయాలంటూ తిరుపతి జిల్లా సత్యవేడు ఎంపీటీసీలు నిరసనకు దిగారు.మంగళవారం మండల సర్వసభ సమావేశం ప్రారంభం కాకమునుపే ఎంపీటీసీలు పలువురు మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.దీంతో సమాచారం అందుకున్న ఎంపీపీ ప్రతిమ,ఎంపీడీవో చంద్రశేఖర్,పరిపాలన అధికారి త్రివిక్రమరావు తదితరులు ఎంపీటీసీల వద్దకు చేరుకొని వారి సమస్యను ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎంపిటిసి శరవణ మాట్లాడుతూ గౌరవ వేతనాలను ప్రభుత్వ సక్రమంగా చెల్లించాలన్నారు. అయితే 34 నెలలుగాను 17 నెలలకు మాత్రమే గౌరవ వేతనాలు జమ అయిందన్నారు.ఇంకా 17 నెలల గౌరవ వేతన బకాయిల సొమ్ము ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉందన్నారు.అయితే గౌరవ వేతనాలు ఇవ్వకపోవడం వల్ల తాము ఆందోళనకు దిగాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు.కాగా గౌరవ వేతనం సర్దుబాటు చేయడంలో ఎంపీపీ ప్రతిమ నడుం బిగించారు.సమస్యను విన్న ఎంపీపీ ప్రతిమ,ఎంపీడీవో చంద్రశేఖర్ స్పందిస్తూ గౌరవ వేతనాలు సంబంధించి ఎప్పటికప్పుడు బిల్లులు నమోదు చేస్తున్నామ న్నారు.ప్రస్తుతం ఐదు నెలలకు గౌరవ వేతనాలు సర్దుబాటు చేస్తామని ఎంపీడీవో చంద్రశేఖర్ హామీ ఇవ్వగా కొందరు ఎంపీటీసీలు తిరస్కరించారు.అయితే సమాచారాన్ని జిల్లా అధికారులు దృష్టి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఎంపీటీసీలో సభ్య సమావేశానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బాలసుందరం రెడ్డి,సెల్వి, సురేంద్ర,బాలయ్య,శరవణ, మోహన్ రెడ్డి,రామయ్య,గురు ప్రసాద్,పునీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అదానీ స్మార్ట్ మీటర్లు వద్దు : కాంగ్రెస్

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: అదానీ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాల గురవం ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. నియోజకవర్గ సమన్వయకర్త దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాల గురవంబాబు మాట్లాడుతూ... కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టడానికి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నదని ఆరోపించారు. బిగించిన స్మార్ట్ మీటర్లను కూడా తొలగించాలని డిమాండు చేశారు. విద్యుత్ శాఖ డిఈ సుబ్రహ్మణ్యంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సురేంద్రరెడ్డి, ఆంటోని, నవీన్, నగేష్, నాగరాజు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

విశాలాంధ్ర-తొట్టంబేడు: మండలం లో దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో పని చేస్తున్న ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కయ్యూరు బాల సుబ్రహ్మణ్యంకు మంగళవారం పాఠశాల యాజమాన్య కమిటీ సన్మానం చేసింది. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ... ఈ అవార్డు తనకి రావడం చాలా ఆనందంగా ఉంద న్నారు. తనపై బాధ్యత మరింత పెరిగిందని... విద్యార్థుల సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాన న్నారు. అనంతరం పూలమాల, శాలువా, జ్ఞాపిక తో విద్యా కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఛైర్ పర్సన్ కల్పన, వైస్ ఛైర్ పర్సన్ నిర్మల, ఆయాలు మాధవి, జయరత్న,వంట ఏజెన్సీ పద్మ, సభ్యులు మాతయ్య, ఉషా, శంకర్ రెడ్డి, మోహన్ కుమార్, అశోక్, దివాకర్, వెంకట రెడ్డి, అంగన్వాడీ కార్యకర్త మోహనరాణి పాల్గొన్నారు.

కనుల విందుగా శ్రీ కట్ట పుట్టాలమ్మ జాతర

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం కరకంబాడిలో వెలసిన శ్రీ కట్ట పుట్టాలమ్మ ఆలయంలో ప్రతి ఏట జరిగే జాతర మహోత్సవాల్లో భాగంగా రెండు రోజులపాటు జాతర మహోత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం తెల్లవారుజామున అమ్మవారికి విశేష అభిషేకాలు నిర్వహించి శోభాయమానంగా అలంకరించారు. ఆలయ వంశపారపర్య ధర్మకర్త కురకాల్వ రామచంద్రయ్య, కురకాల్వ వాసు తొలి పూజలు చేసి జాతర మహోత్సవాల్ని ప్రారంభించారు. తిరుచానూరు సర్పంచ్ రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో వివిధ పుష్పాలతో ఆలయాన్ని శోభాయమానంగా అలంకరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ పోలీసులు గట్టి బందోబస్తు ను ఏర్పాటు చేశారు.

శ్రీకాళహస్తి నుంచి బస్సు సర్వీసులు పెంచండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి బస్సు డిపో వివిధ ప్రాంతాలకి బస్సు సర్వీసులు పెంచాలని టీడీపీ నాయకులు టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ డీవీ నారాయణ, ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్, వాకచర్ల గురప్పశెట్టి కోరారు. శ్రీకాళహస్తి డిపో మేనేజర్ చంద్రయ్యను మంగళవారం వారు కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చెన్నైకి ప్రస్తుతం ఉన్న బస్సు సర్వీసులు సరిపోవటం లేదన్నారు. పొరుగున ఉన్న తమిళనాడు రాష్టానికి మధాహ్నం 3గంటల తరువాత శ్రీకాళహస్తి నుంచి బస్సు సర్వీసులే లేవని దీనివలన భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే ఉదయం 6 గంటల నుంచి నాయుడుపేటకి బస్సులు లేవని ఆ సమయంలో బస్సులు నడపాల్సిందిగా కోరారు.

అనంతపురం సభను విజయవంతం చేయండి: ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర -తిరుపతి : అనంతపురంలో బుధవారం సాయంత్రం జరగనున్న సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభను సక్సెస్ చేసేందుకు ఎన్డీఏ కూటమి పార్టీలు ఫోకస్ పెట్టాయి. జనసేన పార్టీ రాయలసీమలో తనకు ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలను అనంతపురంకు తరలించింది. బహిరంగ సభ ఏర్పాట్లను జనసేన ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, అరవ శ్రీధర్‌లు ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి పరిశీలించడంతో పాటు జనం తరలింపుపై మంత్రులు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ లతో కలిసి చర్చించారు. సభ విజయవంతానికి పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, అరవ శ్రీధర్ లు పిలుపునిచ్చారు. ఈ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ లు పాల్గొంటున్నారు.

అమ్మవారి సేవలో ఛత్తీస్‌గఢ్ పీఠాధిపతి

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఛత్తీస్‌గఢ్ శ్రీ చక్ర మహామేరు పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద తీర్థ మహాస్వామిగళ్ మంగళవారం దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద సూపరింటెండెంట్ ప్రసాద్ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గణనాధునికి మహానంది దేవస్ధానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ

విశాలాంధ్ర -పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు శ్రీ మహానందీశ్వర స్వామి వారి దేవస్థానం మహానంది నుండి స్వామి వారికి సాంప్రదాయంగా పట్టువస్త్రాలను సమర్పించిన దేవస్థానం ఈ.వో .శ్రీనివాస రెడ్డి, దేవస్థానం అతిథిగృహం నుండి మేల తాళాల నడుమ ఆలయానికి విచ్చేసి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థానం ఏఈఓ మధు కాణిపాకం దేవస్థానం సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న గ్రామస్తులు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: కొన్నెంబట్టు, లక్ష్మీపురం, పేరమిటపాడు గ్రామాలకు చెందిన గ్రామస్తులు, గ్రామాలలో ఉన్న ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, నూతన డంపింగ్ యార్డ్‌ను జనాలు నివసించే ప్రాంతానికి దూరంగా, జననివాసాలకు హాని కలగని చోట ఏర్పాటు చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం సూళ్లూరుపేట డంపింగ్ యార్డ్‌ను కొన్నెంబట్టు గ్రామ పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయానికి నీరునందిస్తున్న చెరువు లోపల దాదాపు 10 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు తెలియ చేశారు. ఈ చెరువు ద్వారా దాదాపు 4500 ఎకరాల సాగుభూమికి నీరు అందిం చబడుతూ ఉంది. డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల సాగుభూమికి నీటి సరఫరా నిలిచిపోయి, వేలాది రైతులు ఉపాధిని కోల్పోతారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తాగునీటిని చెరువు నుండి తీసుకుంటుండగా, నీటి కాలుష్యం వల్ల కిడ్నీ సంబంధిత వ్యాధులు అధికంగా వస్తున్నాయి. నిత్యం డయాలసిస్ కోసం గ్రామస్తులు శ్రమించాల్సి వస్తోంది. అదే చెరువు లోపల రెండు బోర్‌వెల్స్ వేసి, అక్కడినుండి నీటిని పంచాయితీ పైపులైన్ ద్వారా గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. దీని మీద కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని గ్రామస్తులు తెలియచేశారు. ఇలాంటి పరిస్థితిని అవగాహనలోకి తీసుకున్నప్పటికీ, అధికారులు ఈ చెరువు లోపల డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయడం చాలా దౌర్భాగ్యకరం. ప్రజల ఆరోగ్యం, ఉపాధి, సాగుభూమి వంటి ప్రాధాన్య అంశాలను దృష్టిలో పెట్టుకొని, తక్షణమే డంపింగ్ యార్డ్‌ను మరొక ప్రాంతానికి మార్చాలని ప్రజల సంక్షేమాన్ని కాపాడేందుకు మీరు తగిన చర్యలు తీసుకుంటారని విశ్వసిస్తున్నామని కలెక్టరుకు గ్రామస్తులు మనవి చేసారు.

విద్యార్థులకు సోయల్ హెల్త్‌పై అవగాహన

విశాలాంధ్ర - దొరవారిసత్రం : దొరవారిసత్రం మండలం పరిధిలోని మహాత్మజ్యోతి పూలె బీసీ గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్ లో మంగళవారం లో 8,9,మరియు ఇంటర్ విద్యార్థులకు స్కూల్ సోయిల్ హెల్త్ ప్రోగ్రామ్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఏడిఏ శ్రీనివాస చక్రవర్తి ,తిరుపతి మట్టి పరీక్ష కేంద్రం నుంచి ఏవో లు కళ్యాణ్ బాబు, పుష్పాంజలి,డి ఆర్ సి శ్రీనివాసులు మరియు కే వి కే వెంకటగిరి నుండి రాజీవన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మట్టి యొక్క ప్రాముఖ్యతను మరియు మట్టి ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అని విద్యార్థులకు వివరించారు. మట్టి పరీక్ష చేసేందుకు మట్టి శాంపిల్ తీసే విధానంను విద్యార్థులకు చూపించారు. మట్టి యొక్క ప్రాముఖ్యత మరియు ఆరోగ్యం గురించి విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.

ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మహతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీలను సమావేశపరిచారు. ఈ సందర్భంగా డాక్టర్ శాలిని మాట్లాడుతూ గర్భిణీలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రసవించే విధంగా చర్యలు తీసుకుంటామని, సమయానికి తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రతినెల ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహతి ఫౌండేషన్ శాంతమ్మ మాట్లాడుతూ గర్భవతులు మానసికంగా ప్రశాంతంగా ఉండాలని ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తెలియజేశారు అనంతరం మహతి ఫౌండేషన్ వారు గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహతి ఫౌండేషన్ సభ్యులు బైరెడ్డిపల్లి మండల కేంద్ర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో పొన్నం ప్రభాకర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద సూపరింటెండెంట్ ప్రసాద్ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం-5గురు స్మగ్లర్లు అరెస్ట్

విశాలాంధ్ర -తిరుపతి : రాజంపేట అటవీ పరిదిలో 9 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఐదు గురు స్మగ్లరును టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో ఆర్‌ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి.వినోద్ కుమార్ టీమ్ రాజంపేట అటవీ పరిధిలోని ఎస్ఆర్ పాలేం ఫారెస్ట్ బీటులో కూంబింగ్ చేపట్టారు. రాళ్ళ మడుగు తుమ్మల బైలు జంక్షన్ వద్ద కొంతమంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు వారిని సమీపించడంతో ఆ వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని వెంబడించి ఐదుగురిని పట్టుకున్నారు. వారి వద్ద 9 ఎర్రచందనం దుంగలు లభించాయి. ఆ దుంగలను స్వాధీనం చేసుకుని, పట్టుబడిన వ్యక్తులను విచారించగా వారు తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారుగా గుర్తించారు. దుంగలతో సహా వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. వారిని డీఎస్పీ వి.శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్ లు విచారించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాధాకృష్ణన్‌కు ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎన్‌డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను మంగళవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనను శేష వస్త్రంతో సత్కరించి ముక్కంటి ప్రసాదాలను అందజేశారు. అనం తరం ఆయనతో కలిసి ఢిల్లీలోని రామమందిరాన్ని దర్శించుకున్నారు.

గురువు సమాజానికి మార్గదర్శి :ఎంఈవో

విశాలాంధ్ర కార్వేటినగరం : సమాజానికి దిశా నిర్దేశం చేసేది గురువులేనని మండల విద్యాశాఖ శాఖ అధికారులు విజయ్ కుమార్, మనోజ్ కుమార్ అన్నారు. కార్వేటి నగరం మండలం హిందూ ముస్లిం కళ్యాణ మండపంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులు గురుపూజోత్సవం కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత వ్యక్తిత్వం గల పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు నాదమునిరెడ్డి చంగల్ రాజు మోహన్ కుమారి, ఎస్టీయూ నాయకులు, యుటిఎఫ్, పి ఆర్ టి యు, ఏపీటీఎఫ్, వివిధ సంఘ నాయకులు, ఆటలు పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు.

యూరియా బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టి, రైతుల సమస్యలను పరిష్కరించాలి : వైసీపీ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: రాష్ట్రంలో యూరియా కోసం, ఎరువుల కోసం రైతులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని సులూరుపేట మాజీ శాసనసభ్యులు కిసివేటి సంజీవయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సంజీవయ్య ఆధ్వర్యంలో సులూరుపేట లోని ఆర్డిఓ కార్యాలయం ముందు పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సంజీవయ్య మాట్లాడుతూ యూరియా బస్తాల కోసం రోజుల తరబడి, గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. పగలనక, రాత్రనక క్యూల్లో నిలబడలేక యూరియా కోసం అగచాట్లు పడుతున్నారు.రాష్ట్రంలో యూరియా కొరత వేధిస్తుంటే మరోవైపు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి.ఎరువుల కోసం రైతులు బ్లాక్ మార్కెట్ను, దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. అధిక ధరలకు కొనాల్సి వస్తోంది. ఇది అన్నదాతలకు అదనపు ఆర్థిక భారం పెడుతోంది.పంటలకు సమయానికి ఎరువులు అందకపోవడం వల్ల దిగుబడులు తీవ్రంగా తగ్గే పరిస్థితి నెలకొంది.మార్క్ ఫెడ్ కు ఇవ్వాల్సిన ఎరువులను తగ్గించడం, ప్రైవేటుకు అధికంగా కేటాయించడం వల్ల అన్నదాతలకు నష్టం చేకూరుతోంది.ప్రైవేటుకు ఇచ్చిన ఎరువులను బ్లాక్ చేసి బస్తా రూ.270 ఉంటే, దాన్ని రూ. 450-600కు అమ్ముతున్న పరిస్థితులు ఉన్నాయి. అంటే ఒక్కో బస్తామీద రూ.200 నుంచి రూ.400 వరకూ అధికంగా రైతులకు భారం అవుతోంది. అయినా కూడా కొందామని సిద్ధపడితే చాలా చోట్ల యూరియా కావాలంటే.. గుళికలు లేదా పురుగు మందులు కూడా కొనాలని రైతులకు ఇష్టం లేకున్నా బలవంతంగా అంటగడుతు న్నారు.ఈ యూరియా సహా ఎరువుల్లో అధిక భాగం ప్రైవేటు వ్యాపారులకు తరలిపోయింది. వారి దగ్గర నుండి మిక్సింగ్ ప్లాంట్లకు తరలుతోంది. ఈ రకంగా జరుగుతుంటే సాక్షాత్తూ ముఖ్యమంత్రి ఎరువులను రైతులు ఈ పంటకు కాకుండా వచ్చే పంటకు కూడా నిల్వ చేసుకుంటున్నారని మాట్లాడడం, ప్రకటించడం దురదృష్టకరం. దాంతో రైతులకు సకాలంలో ఎరువులు అందక తీవ్ర అన్యాయం జరుగుతోంది.గతంలో ఉన్న ఆర్బీకే వ్యవస్థ ద్వారా రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడం వల్ల అన్నదాతలకు అసౌకర్యం కలుగుతోంది.ఎరువుల సరఫరా సరిపడా ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని, రైతులందరికీ సమృద్ధిగా ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.- ఎరువుల పంపిణీలో అవినీతి, దళారీల ప్రభావం లేకుండా రైతుల అవసరాలు తీరేవరకు కేవలం పీఏసీఎస్ వద్ద గానీ లేదా రైతు సేవా కేంద్రాల వద్ద మాత్రమే స్టాకు ఉండేలా చర్యలు చేపట్టాలి. దీనిపై ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలి.రైతులకు అవసరమైన ఎరువులు అందకపోవడం వల్ల పంట నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని నివారించి ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకుని రైతులను కాపాడాలని కోరుతున్నాం. అసలు ప్రభుత్వం పట్టించుకోలేదు. వెంటనే పంట దెబ్బతిన్న రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలి. వెంటనే రైతుల సమస్యల్ని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వైయస్సార్ సీపీ తరఫున కోరుతున్నాం. పంటలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేయకపోవడం వల్ల ఈ ఎరువుల కొరత మూలంగా పంట దిగుబడి తగ్గితే రైతులకు ఇన్సూరెన్స్ కూడా దక్కని పరిస్థితులు ఉత్పన్నమవుతాయి. కావునా ప్రభుత్వం తక్షణమే పంటలకు భీమాచేయించాలి.డిమాండ్స్జిల్లాలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటుచేసి రైతులకు మద్దతు ధర కల్పించాలి. యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలి.బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలి. ఎరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి.ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింపజేయాలి. వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలి. కోరుతున్నామన్నారు ఏవో రవికుమార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు అల్లూరు అనిల్ రెడ్డి, కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కలికి మాధవరెడ్డి, మీజూరు రామకృష్ణారెడ్డి, కృపాకర్ రెడ్డి, ఓజిలి మధు రెడ్డి, కటకం దీపిక, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజాన్ని ఇచ్చే థమ్స్ అప్

విశాలాంధ్ర - తిరుపతి : కోకా-కోలా ఇండియా ఐకానిక్ బిలియన్ డాలర్ల బ్రాండ్ థమ్స్ అప్ ప్రతి ఒక్కరికి ఉత్తరాన అందించే పానీయంగా గుర్తింపు పొందుతోందని కోకా కోల కంపెనీ నైరుతి ఆసియా హెడ్ సుమేలి ఛటర్జీ తెలిపారు. తంసప్ కొత్త ప్రచారాన్ని ప్రారంభించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్, తెలుగు సినిమా లెజెండ్ జగపతి బాబు నటించిన “బిర్యానీ ఏక్ నహీ, దో హాత్ సే ఖాతే హై” అనే తాజా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం పరిపూర్ణ బిర్యానీ అనుభవానికి ఒక గుర్తు అన్నారు. ఫోన్లు మోగడం, టీవీలు మెరుస్తూ ఉండటం, జీవితం వేగంగా కదిలే ఈ ప్రపంచంలో, బిర్యానీ హడావిడిగా తినడం కంటే ఎక్కువ విలువైనది. కాబట్టి, వేగాన్ని తగ్గించి, ఫోన్‌ను పక్కన పెట్టి, చెంచా వదిలి, బిర్యానీ నిండిన ప్లేట్‌లోకి వెళ్లి చల్లటి థమ్స్ అప్‌తో తినండి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వీఎంఎల్ ఇండియా గ్రూప్ సీసీఓ కల్పేష్ పటంకర్, ఆ సంస్థ ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

19 నుండి ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్

విశాలాంధ్ర - తిరుపతి : షాపింగ్ పరంగా సౌలభ్యంకు సంబంధించిన అపూర్వమైన వేడుకలో భాగంగా వాణిజ్య వేదిక అయిన ఇన్‌స్టామార్ట్, తమ ప్రారంభ వార్షిక మెగా సేల్, ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్ 2025' ను ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధి మహేష్ తెలిపారు. ఈ అమ్మకం, కొనుగోలుదారులకు వేగవంతమైన డెలివరీతో పాటుగా ఉత్తేజకరమైన ఆఫర్‌లను సైతం అందిస్తుంది, ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా షాపింగ్ అనుభవాలను సృష్టిస్తోంది. ఈ సేల్ సెప్టెంబర్ 19 నుండి28 వరకు ఇన్‌స్టామార్ట్ యాప్, స్విగ్గీ యాప్ రెండిం టిలోనూ అందుబాటులో ఉండనుంది. ఈ సేల్ కాలంలో కస్టమర్లు 50-90% తగ్గింపుతో భారీ రాయితీలను ఆశించవచ్చు, ఎలక్ట్రానిక్స్, కిచెన్ , డైనింగ్, బ్యూటీ , పర్సనల్ కేర్, బొమ్మలు, మరిన్ని విభాగాలలో గణనీయ మైన తగ్గింపులను సైతం పొందవచ్చన్నారు. ఇవన్నీ కేవలం 10 నిమిషాల్లో డెలివరీ చేయబడతాయి. 50,000 కంటే ఎక్కువ ఉత్పత్తులతో, ఈ సీజన్ అతిపెద్ద ఆఫర్‌లకు త్వరిత వాణిజ్యం వేగం, సౌలభ్యాన్ని తీసుకురావడం ద్వారా ఇన్‌స్టామార్ట్ పండుగ షాపింగ్‌ను పునరావిష్కరిస్తోందని తెలిపారు. అత్యాధునిక సాంకేతికత , లాజిస్టిక్స్ ఆవిష్కరణల మద్దతుతో, ఈ అమ్మకం ప్రతి డీల్‌ను పరిశ్రమ-ప్రముఖ వేగం, విశ్వసనీయతతో ఇన్‌స్టామార్ట్ కస్టమర్లు ఆశించినట్లు లభిస్తుందని తెలిపారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు : తహసిల్దార్ శ్రీ దేవి హెచ్చరిక



విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ శ్రీదేవి హెచ్చరిం చారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం శ్రీదేవి మాట్లాడుతూ మండలంలో చెరువుల ఆక్ర మణల పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసు కుంటుందన్నారు. అలాంటి ఆక్రమణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ అధికారులు ప్రభుత్వ స్థలా లను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపడతామన్నారు. తుంగెళ్ళ పురం రెవెన్యూ పరిధిలో చెరువు ఆక్రమనకు గురై వివాదస్పదంగా మారడంతో అధికారులను ఆ రొచ్చులోకి లాగుతూ రెవిన్యూ అధికా రులపై దుష్ప్రచారం చేయడం సంబంధిత వ్యక్తులకు మంచిది కాదని హెచ్చరించారు. సర్వే నెంబరు 271లో చెరువును సుమారు నాలుగు ఎకరాలు పైగా ఆక్రమించుకొని వారి అనుభవంలో ఉన్నారు. మూడు నెలల క్రితం సర్వే చేపట్టి హద్దులు ఏర్పాటు చేసినప్పటికీ. సదరు వ్యక్తులు హద్దుమీరి ఆ హద్దులను తొలగించేసి ఆక్రమించుకు న్నారు. వారు స్వచ్ఛందంగా ఆక్రమాలపై వైదొలగాలని మండి పడ్డారు. ఆక్రమ ణలను అరికట్టడానికి రెవెన్యూ అధికారులు ఆక్రమించిన చెరువును సర్వే చేపట్టి పటిష్టంగా కంచి వేసి ప్రభుత్వం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమించేందుకు ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అక్రమంగా బాణాసంచా తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర -చిత్తూరు: తమిళనాడు నుంచి అక్రమంగా బాణాసంచాను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ చేసి నాలుగు లక్షల రూపాయల విలువచేసే బాణాసంచాతో పాటు ఒక ఈచర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూర్ టూ టౌన్ సిఐ నెట్టికంటయ్య తెలిపారు. మంగళవారం సాయంత్రం చిత్తూరు నగరంలోని జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తమిళనాడు నుంచి వస్తున్న ఈచర్ వాహనంలో ఎలాంటి లైసెన్స్ లేకుండా బాణాసంచా తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇందు కు సంబంధించి తమిళనాడు రాష్ట్రం చెందిన రవికుమార్ చిత్తూరు జిల్లా యాదమరి మండలానికి చెందిన మణి గండన్ అరెస్ట్ చేసి నాలుగు లక్షల విలువ చేసే బాణాసంచాతోపాటు ఒక ఈచర్ వాహనాన్ని సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని ప్రసిద్ధి చెందిన బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి మొక్కుబళు ళ్ళ తీర్చుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ పై సిబిఐ దర్యాప్తు చేపట్టాలి

మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

విశాలాంధ్ర - చిత్తూరు: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో కొనసాగుతున్న అక్రమ క్వారీ వ్యవహారాలపై సిబిఐ చే దర్యాప్తు చేపట్టాలని వైసీపీ నేత మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం చిత్తూరులో విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఎలాంటి అక్రమ క్వారీ కార్యక్రమాలు కొనసాగలేదని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పకృతి వనరులను కొల్లగొడుతున్నట్లు చెప్పారు. ఈ నియోజకవర్గంలో తమిళనాడు నుంచి వస్తున్న కొందరు వ్యక్తులు యదేచ్చగా ఇసుక మట్టి ని అక్రమంగా తరలిస్తున్నారని, కొండలను సైతం పిండి చేస్తున్నారని, దీన్ని అడ్డుకునే గ్రామస్తులు పై కూడా దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో కొనసాగుతున్న అక్రమ మైనింగ్ వ్యవహారాలపై వెంటనే సమగ్ర దర్యాప్తు చేపట్టి పకృతి వనరులను కాపాడాలని డిమాండ్ చేశారు.

ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : రాజమండ్రికి చెందిన చిరంజీవి తలారీ హాశిత ఐశ్వర్య టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు మంగళవారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు. తిరుమలలోని చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీఅర్ నాయుడుకు ఈ మేరకు విరాళం డిడిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక చర్యలు : కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: జిల్లాలో అనుకోని సంఘటనలు జరిగినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం, కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో, రెవెన్యూ డివిజన్, మండల స్థాయి అధికారులు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) అర్జీలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఏదైనా అనుకోని ఘటన జరిగిన తక్షణమే నివేదిక అందించడం అత్యంత ముఖ్యమని స్పష్టీకరించారు. సమాచారం సకాలంలో అందించకపోవడం వల్ల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉదాహరణకు, రేణిగుంట మండల ఈవోపీఆర్డి సస్పెండ్ చేయాలని, మండల ఏఈకి షోకేస్ నోటీసులు జారీ చేయాలని, శ్రీకాళహస్తి ఆర్డిఓ సకాలంలో చార్జ్‌షీట్ తయారు చేయాలని ఆదేశించారు. వర్షాల సీజన్ నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, నీటి కుళాయిల వద్ద లీకేజీలు మరమ్మత్తు చేయాలని, దోమల వ్యాప్తి నివారించడానికి ఫాగింగ్ చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించి లోటు గుర్తించిన చోట తగిన చర్యలు చేపట్టాలని కూడా తెలిపారు. ప్రముఖంగా, ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలపై సమర్థవంతమైన ఎండార్స్‌మెంట్లు పంపడం లేదని జిల్లా కలెక్టర్ అసహనాన్ని వ్యక్తం చేశారు. అర్జీలు నాణ్యతతో, తక్షణమే పరిష్కరించడం, సంబంధిత ఎండార్స్‌మెంట్లను జాగ్రత్తగా పంపడం అవసరం అని చెప్పారు. అంతేకాక, యూరియా, క్రాఫ్ట్ బుకింగ్ అవసరాలపై గతంలో సమీక్షించినట్లు, తహశీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు స్థానిక పోలీస్ అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. రైతులకు యూరియా సరఫరా సులభంగా అందుతుందని, అధిక నిల్వలు చేయవద్దని హితబోధించారు. తప్పుడు సమాచారం వ్యాప్తిపై జిల్లా, డివిజన్, మున్సిపల్ కమిషనర్లు వాస్తవాలను పరిశీలించి రిజాయిండర్లు పంపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గత ఐదు రోజుల్లో నాలుగు సార్లు సమావేశాలు నిర్వహించి, వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం కోసం సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉన్నతాధికారులు, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాశ్ రెడ్డి, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రోజ్మాండ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతులపై చంద్రబాబు చిన్నచూపు

- వైసీపీ జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులపై చిన్నచూపు చూస్తున్నారని వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట వైసీపీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన కరుణాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విధానాలను విమర్శించారు. యూరియా లభించక రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. అయితే ప్రభుత్వం మాత్రం కల్లబొల్లి మాటలు చెబుతూ కాలయాపన చేస్తోందన్నారు. ఒక యూరియా బస్తా కోసం రైతులు రోజుల తరబడి ఎదురుచూస్తున్నారని వారి బాధలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. అంతేగాకుండా పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని... ఉచిత భీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండు చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతుల కోసం అమలు చేసిన పథకాలను ఆయన వివరించారు. కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. రైతులకు యూరియా లభించే విధంగా ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, పార్టీ నాయకులు రాజేష్, గిరిధర్ రెడ్డి, అంజూరు తారక శ్రీనివాసులు, బర్రి సుదర్శన్ రెడ్డి, వాసుదేవ నాయుడు, కృష్ణారెడ్డి, చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి,సిరాజ్ భాషా, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

14, 15 తేదీలలో ప్రథమ జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్

జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలి సారిగా జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ తిరుపతి జిల్లాలో ఈనెల 14, 15 తేదీలలో నిర్వహించబోతుంది. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి మహిళా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. ఈ రెండు రోజుల కాన్ఫరెన్స్ విజయవంతంగా జరగాలన్న ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమ సన్నాహకులైన లైజన్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించి, తగిన మార్గదర్శకాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ జాతీయ స్థాయి మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ మన రాష్ట్రానికి, మన తిరుపతి జిల్లాకు గర్వించదగ్గ సందర్భం అని అన్నారు. ప్రముఖులకు ఎలాంటి లోటుబాట్లు లేకుండా, మౌలిక వసతులు, వసతి, రవాణా, భద్రత, వైద్య సదుపాయాలు, ప్రోటోకాల్ వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా సిద్ధం చేయాలనన్నారు. ఈ కార్యక్రమానికి 4 రోజుల పాటు విధులు కేటాయించి న ప్రతి అధికారి సమన్వయంతో పని చేయాలని, ప్రతి ఒక్కరు తమ విధులనుప్రకారం బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచిం చారు. ప్రత్యేకంగా స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్ర మౌళి లైజన్ అధికారులకు శిక్షణ అందజేశారు. కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశ్యం, మహిళల సాధికారిత, నాయకత్వం, ఉపాధి అవకాశాలు, సామాజిక-రాజకీయ రంగాలలో మహి ళల భాగస్వామ్యంపై చర్చలు జరిపి, విధాన సూచనలను రూపొందిం చడం, వివిధ రాష్ట్రాల విజయవంతమైన మహిళా సాధికారిత మోడల్స్ ను కూడా ప్రదర్శించే కార్యక్రమం జాతీయ స్థాయిలో ఆదరణ పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ విజయవంతంగా నిర్వహించ డంతో రాష్ట్రానికి, తిరుపతి జిల్లా కి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దగ్గుబాటి పురందేశ్వరి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారని, జిల్లా రెవెన్యూ అధి. కారి జి.నరసింహులు, రెవెన్యూ డివిజన్ అధికారి రామ్ మోహన్, ప్రోటో కాల్ డిప్యూటీ కలెక్టర్ శివరాం నాయక్,జిల్లా అధికారులు రైజనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే ప్రాణరక్షణ సాధ్యం

- వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్‌భట్

విశాలాంధ్ర -చిత్తూరు : ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా ది అపోలో యూనివర్శిటీ పరిధిలోని అపోలో వెల్‌బీయింగ్ సెంటర్, సైకాలజీ విభాగం సంయుక్తంగా, అడ్వాన్స్‌డ్ సైకాలజికల్ అసోసియేషన్ సహకారంతో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ "ఆత్మహత్యలు ఒక్క క్షణంలో జరుగుతాయి. కానీ వాటి వెనుక అంతర్గత పోరాటం ఉంటుంది. వ్యక్తులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడులు మనకు అంతుచిక్కవు. ఇది నిజంగా ఒక రియల్ ట్రాజడీ. ఇలాంటి సందర్భాల్లో హెల్ప్‌లైన్ సపోర్ట్ తీసుకోవడం చాలా అవసరం. సమాజంలో సపోర్ట్ సిస్టమ్ మరింత విస్తరించాలి. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు విద్యార్థులు, సమాజం జీవితాన్ని సానుకూల దిశలో తీసుకెళ్తాయి" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోస్టర్ మేకింగ్ పోటీకి విశేష స్పందన లభించింది. అరవైమందికి పైగా విద్యార్థులు పాల్గొని, హృదయాలను హత్తుకునేలా తమ ఆలోచనలను చిత్రాల ద్వారా వ్యక్తపరిచారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు వీసీ డాక్టర్ హెచ్.వినోద్ భట్ బహుమతులు అందజేశారు. ఈ పోటీలకు జడ్జ్‌లుగా తిరుపతి ఎస్వీ యూనిర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ సాముయిల్లా, శ్రీ పద్మావతి మహిళా యూనిర్శిటీ ప్రొఫెసర్ కె.ఉమారాణి, ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ అజ్మల్ భాషా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా హైదరాబాద్ యశోధ హాస్పిటల్ రిహాబిలిటేషన్ సైకాలజిస్టు డాక్టర్ గంగాధర్‌రెడ్డి, అపోలో యూనివర్శిటీ డీన్లు డాక్టర్ భాస్కర్‌రెడ్డి, డా. రామయ్య ఇటుమల్ల, డా. జగదీషన్, ఏఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్ డా. రమ్యా రమకృష్ణన్, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ హసీనా, డాక్టర్ పి.సుధా, సీనియర్ ఫ్యాకల్టీ డా. భాస్కర్‌నాయుడు,డాక్టర్‌కోదండన్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రపంచ ఆత్మహత్య నిరోధక దినోత్సవం

ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక ర్యాలీ

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ప్రపంచ ఆత్మహత్య నిరోధక దినోత్సవం 2025 సందర్భంగా, తిరుపతి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆత్మహత్యలపై ప్రజల్లో అవగాహన పెంచే ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ డీఎంహెచ్ఓ కార్యాలయం నుండి ఎస్వీఐఎంఎస్ సర్కిల్ వరకు సాగింది. డీఎంహెచ్ఓ డా. బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యార్థులు మరియు రైతుల్లో ఆత్మహత్యల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని తెలిపారు. ప్రతి జీవితం అమూల్యమని గుర్తుచేసి, సమాజం ఈ సమస్యపై చైతన్యం కలిగి, ఆత్మహత్యల నిరోధానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ ఆత్మహత్య నిరోధక దినోత్సవం 2025 థీమ్ చేంజింగ్ ది నరేటివ్ ఆన్ సూసైడ్ (ఆత్మహత్యలపై దృక్పథాన్ని మార్చుడంను ప్రస్తావిస్తూ, మానసిక ఆరోగ్య సమస్యలను బహిరంగంగా చర్చించడం, అవసరమైన మద్దతు అందించడం ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చని పేర్కొన్నారు. అవసరమైతే, టెల్-మానస్ హెల్ప్ లైన్ 14416 ద్వారా సహాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ డా. శ్రీనివాస్ రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, ఎన్‌సీడీ పీవో డా. రెడ్డి ప్రసాద్, డీఎంహెచ్పీ సైకియాట్రిస్ట్ డా.పి. ఉదయ్ కిరణ్ తదితరులు, మానసిక ఆరోగ్య నిపుణులుపాల్గొన్నారు.